# కథావేదిక

మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం

మా రాధత్త గురించి చెప్పాలంటే విషయం చాలానే వుంది. ఆవిడ ఒక చోట స్థిరంగా ఎక్కడా ఉండదు. ఎక్కడికో ఒక చోటకి ప్రయాణం చేస్తూనే వుంటుంది. మనిషి చాలా చాలా మంచిది.

కాకపోతే నోరు విప్పిందంటే ఆమె వాగ్ధాటికి ఎవరైనా తోక ముడుచుకోవాల్సిందే. అలా అని ఎవరితోనో దెబ్బలాడుతుందని కాదు దీనర్థం. తనకు నచ్చిన విషయం ఏదయినా ఉంటే తన, పర భేదం ఉండదు.




కుండబద్దలు కొట్టినట్లుగా అంటే అది పాత నానుడి. అద్దం విరక్కొట్టినట్టుగా అంటే దీనర్థం, అది కిందపడి పగిలితే దాని ముక్కలు ఎంత పదునుగా ఉంటాయో ఎదుటివారు ఆ ముక్కలు గుచ్చుకోకుండా, గాయపడకుండా ఎలా జాగ్రత్త పడతారో అలా మా రాధత్త తనకి కోపం వచ్చినా, పద్ధతులకు వ్యతిరేకంగా జరిగినా వాళ్ల మొహంమీదే కడిగి పారేస్తుంది. అయినా మా అత్తంటే మా అందరికీ చాలా ఇష్టం. దానికి కారణం ఆవిడ మంచితనం, కలివిడితనం, ఎదుటివారికి సాయపడే గుణం. అంతేకాకుండా 'పెట్టుకి పెద్దమ్మ', 'పిలుపుకి పిన్నమ్మ' అన్నట్లు ప్రేమ, వాత్సల్యం పంచడానికి మా మేనత్తను చెప్పుకోవచ్చు. ఆవిడకి చాలా డబ్బుండి, ధనవంతురాలిని చేసింది. కొడుకు, కూతురు కూడా ఫారిన్‌లో సెటిలైపోయారు. ఎవరికెవరు పెట్టుకోనక్కర్లేదు. అందుకని ఈవిడ స్వంత ఇంటిని, ఆస్తిని ఉంచుకుని కూడా బంధుప్రీతితో అందరి పుట్టినరోజులు, పెళ్లిరోజులు అన్నీ గుర్తుంచుకుని పిలిచినా, పిలువకపోయినా పట్టించుకోక అక్కడికి వాలిపో



## నిజంగా ఇకనేవెళ్లను

బాలీవుడ్ భామ అమృతారావు ఆమధ్య విదేశాల్లో షూటింగ్‌కని వెళ్లినప్పుడు తన ఫ్రెండ్స్‌తో కలిసి స్ట్రిప్టీజ్ బార్‌కెళ్లిందిట. ఇందులో డాన్సులు చేసే సుందరాంగులు నృత్యం చేస్తూ తమ దేహాలపై నుంచి ఒక్కటొక్కటిగా దుస్తుల్ని వదిలేసి నేకెడ్‌గా దర్శనమిస్తారు. ఇలాంటి డాన్సు చూడ్డానికి వెళ్లడం అమృతా లాంటి ఇండియన్ గాళ్‌కి చెయ్యకూడని సాహసం లాంటిదే. అయితే ఆరోజు అలా వెళ్లొచ్చాక జన్మలో అలాంటి పిచ్చిపని ఇంకెప్పుడూ చేయనని తన సన్నిహితుల దగ్గర తెగ బాధపడిపోయిందిట పాపం.




తుంది.

మా కాలనీలో అంతా కలసికట్టుగా ఉంటాం అందరితో ఫ్రెండ్లీగా ఉండడం నా అలవాటు కాబట్టి. అదీగాక నా సమవయస్కులు చాలామంది ఉండడంవలన స్నేహం బాగానే కలసి పండుగలు, పబ్బాలు ఇచ్చిపుచ్చుకోవడాలు, కలసి షాపింగ్‌లు అన్నీ ఉన్నాయి మామధ్య. రెండేళ్లవతల నా ఫ్రెండు దివ్య వాళ్ల కుటుంబం వుంటోంది. వాళ్లొచ్చి ఆరునెలలే అయినా ఇద్దరికీ దోస్తీ బాగానే కుదిరింది. ఆమెకు ఒక్కడే కొడుకు రాహుల్. బొద్దుగా ఉంటాడు. దివ్య వాళ్లాయన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్.

మా అమ్మాయి సునీత పుట్టినరోజు ఇంకా వారంరోజులు టైముంది. ఆ రోజు మా అత్త నుండి ఫోన్ వచ్చింది "నేను బయలుదేరి వస్తున్నాను" అని. అత్త వస్తే మాకు ఫుల్ హ్యాపీ. నన్ను వంటిల్లు జోలికి వెళ్లనివ్వదు. కమ్మగా వండి పెడుతుంది. మా ఆయనకు కూడా సంతోషమే. భోజనప్రియుడు కాబట్టి ఆవిడ రాకకోసం ఎదురుచూస్తారు. కావలసినవన్నీ సిగ్గుపడకుండా వండించుకుని తింటారు. అదీకాక డబ్బు ధారాళంగా ఖర్చుపెడుతూ పళ్లు, స్వీట్లు, తనకు చీర కొంటుంది. కాకపోతే ఆవిడను నొప్పించకుండా కొంచెం జాగ్రత్తగా ఉండాలి.

అత్త రానే వచ్చింది. దివ్య వచ్చాక అత్త రాలేదు. ఇదే ఫస్ట్‌టైమ్ తనని చూడడం. దివ్యకి ఫోన్ చేసాను.

"మా రాధత్త వచ్చింది. నీకు ఖాళీ ఉంటే రా దివ్యా పరిచయం చేస్తాను" అన్నాను.

"ఒక్కరగంట శిరీషా! బాబుకి స్నానం చేయించి వస్తాను" అంది.

నేను కూడా పని ముగించుకుని అత్తతో కబుర్లు చెబుతూ కూర్చున్నాను. ఆవిడ నాకోసం కొని తెచ్చిన చీర, మా అమ్మాయికి కొన్న ఖరీదైన ఫ్రాక్ ఇంకోసారి చూసి మురిసిపోతున్నాను.

కొడుకును ఎత్తుకుని దివ్య వచ్చింది. అప్పుడే స్నానం చేయించడంవలన బాబు పౌడరు ఘుమఘుమలతో మెరిసిపోతున్నాడు. మా అత్త వాడిని చూసి ముచ్చటపడిపోయి తెగ ముద్దులాడుతూ తన ఒడిలో కూర్చోపెట్టుకుని "వీడి పేరేమిటమ్మా?" అంది.

నాతో మాట్లాడుతున్న దివ్య తల తిప్పి కొడుకువైపు మురిపెంగా చూస్తూ "రాహులండి" అంది.

"అదేం పేరమ్మా? ఎంచక్కా మంచి దేవుళ్ల పేర్లో, పెద్దల పేర్లో పెట్టక మనుషులను పట్టి పీడించే రాహువు పేరు పెట్టారు" అంది కళ్లు చిట్లిస్తూ.

దివ్యకి గుటక పడలేదు. "రాహువు కాదండీ. రాహుల్" అంది సరిదిద్దుతూ.

దివ్యను ఏమీ అనుకోవద్దని నేను కళ్లతోనే సారీ చెప్పాను. ఇద్దరం కబుర్లలో పడ్డాము.

అత్త నాకు కొన్న చీరను చూపిస్తున్నాను. మా మాటలు వింటూ అత్త బాబును ఆడిస్తోంది. వాడు కొత్తా పాతా లేక ఆవిడతో ఆడుతూ కిలకిలా నవ్వుతూ చక్కగా ఆవిడ చీర తడిపిపెట్టాడు.

మంచి ఖరీదైన జరీ చీర కాస్తా పాడయింది. అత్తకి ముక్కుమీదకు కోపం వచ్చేసింది.

"అదేమిటమ్మా పిల్లాడిని బయటకి తెచ్చినప్పుడు పాతరోజులయితే పాత బట్టల్లో, బొంతలో తెచ్చేవారు ఎదుటివారి బట్టలు పాడుకాకూడదని. కానీ ఈ రోజుల్లో పిల్లలకి నేపీలు వస్తున్నాయికదా. అవి ఏర్పాటుచేసి తెస్తే నాలాంటివాళ్లకి మళ్లీ చీర మార్చే ఇబ్బంది ఉండదుకదా" అని నవ్వుతూనే చురక అంటించింది పిల్లాడిని దివ్య చేతికిస్తూ.

దివ్య మొహం చిన్నబోయింది.

"సారీ ఆంటీ. శిరీష ఫోను చేస్తే హడావుడిలో వచ్చేసాను" అని

బాబును తీసుకుంటూ "చెప్పడం మరిచాను శిరీషా! రేపు మా బాబు ఫస్ట్ బర్త్‌డే. తప్పకుండా రావాలి. మీరు కూడా రావాలి ఆంటీ" అంది వెళ్లడానికి ఉపక్రమిస్తూ.

***

అత్త, నేను పార్టీకి చెప్పిన టైమ్‌కన్నా ఒక అరగంట ముందుగానే బయలుదేరాం దివ్యకి ఏదయినా సహాయం చేయవచ్చని. మా సునీత, రాహుల్ ఇంచుమించు ఒకే వయసు వాళ్లుకాబట్టి బాగానే ఆడుకుంటారు ఒక చోట కలిస్తే. మేము వెళ్లేసరికి దివ్య చాలా హడావుడిగా ఉంది. ఇల్లంతా రంగురంగుల బెలూన్స్, కాగితాలతో అలంకరించింది. వాళ్లాయన సెలవు పెట్టారుట.

మా అత్త ఆ ఇంటినీ, అలంకరణను చూస్తూ కూర్చుంది. నేను అతిథులకి ఇవ్వడానికి పేపరు ప్లేట్లు, గ్లాసులు అన్నీ అమర్చిపెట్టాను. దివ్య వాళ్ల ఆయన మనోహర్ కూల్‌డ్రింక్స్, పెద్దసైజు కేకు పట్టుకొచ్చారు.

అతిథులు ఒక్కొక్కరూ రావడం మొదలుపెట్టారు. సంవత్సరం నిండుతున్న పిల్లాడి చేతికి కత్తినిచ్చి కేక్ కట్ చేయమంటే ఏం చేస్తాడు? దాన్ని శుభ్రంగా నోట్లో పెట్టేసుకున్నాడు. మళ్లీ అది కడిగి తెచ్చి కేకుమీద ఒక కొవ్వొత్తిని వెలిగించి అది మళ్లీ వాళ్లే వూదేసి కొడుకు ఒక చోట నిలువక ముప్పు తిప్పలు పడుతుంటే వాడిని బలవంతాన చెయ్యి పట్టి కేకుకోసే వేడుకను పూర్తి చేసారు.

అందరూ వాడికి ఏమవుతుందోనని ఆలోచించక ఒక్కసారిగా "హేపీ బర్త్‌డే టూ యూ" అంటూ కోరస్‌గా పాట అందుకునేసరికి వాడు బెదిరిపోయి ఏడుపు అందుకున్నాడు.

వాడికి విషెస్ చెప్పి అందరూ బహుమతులు అందిస్తుంటే తాత్కాలికంగా ఏడుపు ఆపి వాటిని తీసుకోవడంలోపడ్డాడు.

మా రాధత్త ఎందుకో ఒకటే నవ్వుకుంటోంది. సంగతేమిటో? దివ్య, మనోహర్ ఒక్కొరొక్కరికీ స్పెషల్స్ ప్లేటులో పెట్టి అందించసాగారు. పెద్ద సైజు కర్రీపఫ్, సాండ్‌విచ్, పేస్ట్రీ, చిప్స్, కేకు ప్లేటు నిండా పెట్టి సర్వ్ చేస్తున్నారు. మా రాధత్త ప్లేటందుకుని మొహం చిట్లించి పక్కన పెట్టేసింది.

దివ్య దగ్గరకొచ్చి "తినండి ఆంటీ. అన్నీ ఆర్డరిచ్చి తెప్పించినవే" అంది.

"ఏమనుకోకమ్మా! ఇలాంటివి నేను తినలేను" అని రెండు చిప్స్ మాత్రం నోట్లో వేసుకుంది.

ఆ పదార్థాలన్నీ ప్రతివారూ రోజులో ఏదో ఒక చోట తింటూనే వుంటారు. కొంతమంది మొక్కుబడిగా తింటే కొంతమంది తప్పదన్నట్లు అయిష్టంగా రుచి చూసి చాలామటుకు వేస్టు చేస్తూనే వేస్ట్ బాస్కెట్‌లో ఆ ప్లేట్లను పడేసారు.

ఈ విషయం నా దృష్టిని కూడా దాటిపోలేదు. 'ఎంత వేస్టవుతోందో' అనుకున్నాను.

వచ్చేసేముందు మా అత్త బాబును దీవించడానికి అక్షింతలు అడిగింది. దివ్య ముందు తెల్లబోయి తడబడి పోయింది.

"లేవాంటీ" అంది సంకోచంగా.

మా అత్త వాడి తలమీద చేయిపెట్టి నిండుగా దీవిస్తూ తను కొన్న బట్టలు వాడి చేతిలో పెట్టి "రాత్రి పడుకునే ముందు వాడికి కొంచెం ఉప్పు దిష్టి తీయమ్మా. లేకపోతే రాత్రంతా నీ పని పడతాడు" అంది.

దివ్య ఆవిడను కొంచెం వింతగా చూసి 'సరే'నన్నట్లు తలూపింది.

ఇక ఇంటికొచ్చాక విమర్శల వెల్లువ మొదలుపెట్టింది. ఆవిడ ధోరణికి నాకూ, మా ఆయనకి కూడా ఊపిరాడలేదు. ఎందుకంటే ఇంకో అయిదురోజుల్లో మా అమ్మాయి ఫస్ట్ బర్త్‌డే ఉంది మరి! దాని పుట్టినరోజు గ్రాండ్‌గా చేయాలని మా ప్లాన్లు వేరే ఉన్నాయి మరి. ఆఫీస్ స్టాఫ్‌ని, కాలనీవాళ్లని పిలిచి గ్రాండ్‌గా పార్టీ ఇవ్వాలనుకుంటున్నాము. అత్త ఆలోచనేమిటో తెలుసుకుందామని "ఏం చేస్తే బావుంటుంది?" అని అడిగాము.

అత్త మొహంలో సంతోషం తొంగి చూసింది.

"మీరు పట్టించుకోకుండా పెత్తనం నాకిస్తే మీ కూతురు పుట్టినరోజు వేడుక మళ్లీ సంవత్సరంవరకు అందరూ గుర్తుంచుకునేలా చేస్తాను" అంది.

మాకు అంతకన్నా కావాల్సిందేముంది. ఇంకో ఆలోచన లేకుండా మా ఆయన సంతోషంగా ఒప్పుకున్నారు.

"కానీయ్ పిన్నీ! నీకు అన్నీ తెలుసు. ఏది మంచిదనిపిస్తే అలా చేయి" అన్నాడు.

"సరే అయితే. ఏం చేయాలో, ఎలా చేయాలో నేను ఆలోచిస్తానుగానీ

## వేగంగా వెళ్ళనందుకు శిక్ష

కెనడాలోని టొరెంటో హైవే మీద గంటకి 100 కి.మీ. వేగం మించకూడని జోన్‌లో గంటకి 100 మైళ్ళ వేగంతో రేసింగ్ కారుని నడిపిన 85 ఏళ్ళ డ్రయివరును పోలీసులు పట్టుకుని 2000 డాలర్లు ఫైను వేసారుట! ఇంత వరకు స్పీడును అతిక్రమించి ఫైనుకట్టిన డ్రయివర్లలో అతనే పెద్దవాడట!


## లిఫ్టులో రెండు రోజులు

ఇల్లినాయిస్‌లో చిగాకో శివార్లలోని ఒక బిల్డింగుని క్రిస్‌మస్ శలవులకి మూసేసారు. ఆ శలవుల్లో దాన్ని శుభ్రం చేయటానికి బియాటా, రోమా అనే మహిళా క్లీనర్లు వచ్చి లిఫ్ట్‌లో వెడుతుండగా అది అర్ధంతరంగా ఆగిపోయిందిట. వాళ్లు ఎమర్జెన్సీ అలారం నొక్కినా అది పని చేయలేదు. వాళ్ళ దగ్గర సెల్‌ఫోను లేదు, నీళ్ళు లేవు. కేవలం హేండ్ బ్యాగులో ఏస్ప్రిరిన్ టేబ్లెట్లు, కాఫ్‌డ్రాప్సు ఉన్నాయి. నోరెండి పోతున్నప్పుడు వాటినే చప్పరిస్తూ వాళ్ళా లిఫ్టులోనే రెండురోజులు బ్రతికారుట. మూడోరోజున ఎవరో వెతుక్కుంటూ వచ్చి రక్షించేలోపల తాము చనిపోవటం ఖాయమని వాళ్ళనుకున్నారుట!

## లాలాజలం

ఒక మనిషి జీవితకాలంలో నోట్లో ఊరే లాలాజలం 28,000 లీటర్లు దాకా ఉంటుందిట! అంటే దాంతో రెండు పెద్ద స్విమ్మింగ్ పూల్సుని నింపచ్చునట!

-విమలారామం



ఎంతమందిని పిలుస్తారో చెబితే చాలు. అయితే ఒక షరతు. నామీద నమ్మకముంచి నేను ఐటమ్స్ ఏం చేసినా అడ్డు చెప్పకూడదు'' అంది.

***

ఆ మర్నాడు దివ్య వచ్చింది.

"ఆంటీ వాడు ఏడుస్తాడని అంత కరెక్టుగా ఎలా చెప్పారోగానీ మమ్మల్ని నిద్ర పోనివ్వలేదు. ఒక్కటే నస పెట్టాడు. అసలు నిద్రలేదనుకో'' అంది నాతో.


"అయితే మరి ఎలా ఊరుకున్నాడు?'' అన్నాను ఆ చిట్కా నా కూతురుకేదయినా పనికొస్తుందని.

"సడెన్‌గా గుర్తుకొచ్చింది ఆంటీ ఉప్పు దిష్టి తీయమన్నారని. రాత్రి ఒంటిగంటకు లేచి దిష్టి తీస్తే అప్పుడు మంత్రం వేసినట్లుగా పడుకున్నాడు.



## టైమ్ రావాలిగా!

భూమిక-స్నేహ ఇద్దరూ దాదాపు ఒకే వయసువాళ్లు. ఈమధ్యనే భూమిక మనసుపడిన వాడిన మనువాడింది. పెళ్లి తర్వాత సినిమాల్లోనూ కంటిన్యూ అవుతోంది. మరి స్నేహ మాటేమిటి? అని ఓ ఆసామీ ఆమె తల్లి దగ్గర ఈ ప్రస్తావన తీసుకొచ్చారట. దీనికి స్నేహ తల్లి 'స్నేహకి తగిన వరుడ్ని మేము అన్వేషిస్తూనే వున్నాం. తగిన సంబంధం రావాలేగానీ పెళ్లి చేయడానికి మేం రెడీ' అందిట. అయితే పెళ్లి తర్వాత స్నేహ కూడా భూమికలాగే సినిమాల్లో నటిస్తుందో లేదో చూడాలి.




నిజంగా కొన్ని విషయాలు కొట్టిపారేస్తాంగానీ ఆచరించి చూస్తే దాని ఫలితం మనకి కరెక్టుగా తెలుస్తుంది. అది సరేగానీ ఆంటీ కనబడడంలేదు. లేరా?'' అంది దివ్య.

"మా అమ్మాయి పుట్టినరోజుకదా. ఆ రోజున గెస్టులందరినీ సర్‌ప్రైజ్ చేస్తానని ఆ ఏర్పాట్లలో ఉండి బజారుకెళ్లింది'' అన్నాను.

"ఏమిటో శిరీషా! నిన్న ఫుడ్ ఐటమ్స్ చాలా ఖర్చు పెట్టి కొన్నాం. చాలా మంది సగం సగం తిని వేస్టు చేసారు. ఈ రోజు ఉదయం అవన్నీ బయట పారేస్తుంటే ప్రాణం ఉసూరుమంది. ఆర్డరిచ్చాక మిగిలినవి వెనక్కు తీసుకోరుకదా. అవి కూడా మిగిలిపోతే మా పనిమనిషికి ఇచ్చి ఎవరికైనా పంచమన్నాను'' అంది ఉసూరుమంటూ.

***

ఏర్పాట్లన్నీ అత్త చురుగ్గా పర్యవేక్షిస్తోంది. నన్ను కానీ మా ఆయన్నిగానీ వేలు పెట్టనివ్వడంలేదు. పాపకి పట్టు లంగా, జాకెట్టు కుట్టించింది. అడ్రస్ ఎలా పట్టిందోగా ఇద్దరు వంటవాళ్లు వచ్చారు. పెరట్లో స్టవ్ పెట్టించి బూందీ లడ్డు చేయించింది. పదిలీటర్ల పాలతో కోవా కూడా తయారయింది. డబ్బా నిండా మిక్చర్ రెడీ అయింది.

"ఇదేమిటి? ఇలాంటి వంటలు...! స్టాఫ్‌ని పిలుస్తున్నాం. వారు తింటారో లేక దివ్య ఇంట్లోలా వేస్ట్ చేస్తారో?'' అన్న భయం పట్టుకుంది.

పుట్టినరోజు అరటిపళ్లు, తమలపాకులు అన్నీ తెప్పించింది. వంటతను మళ్లీ వచ్చాడు. తనే గైడెన్స్ ఇస్తూ జీడిపప్పు వేసి పాయసం, పులిహోర చేయించింది.

సునీతని కూర్చోపెట్టే కుర్చీలో మంచి దుప్పటి పరచి హాలు అంతా పువ్వులతో రంగురంగు కాగితాలతో అలంకరించమని మా ఆయనకి ఆర్డర్ వేసింది. అయిదుగంటలకు అన్నీ ఏర్పాట్లయి అతిథులను రిసీవ్ చేసుకుందుకు సిద్ధంగా ఉన్నాము.

"బాబూ చక్రీ! నీకేమైనా సెంటిమెంట్ అనిపిస్తే కేకు చిన్నసైజుది కొని తెచ్చుకో. పెద్దది కొన్నావంటే తినేవాళ్లు లేక మిగిలిపోతుంది'' అని చెప్పింది.

"పోన్లెండి అత్త చెప్పినట్లు శాస్త్రానికి తెండి'' అన్నాను.

***

ఆరుగంటలకు ఒక్కొక్కరు రాసాగారు. సునీతకి పట్టుబట్టలు వేసి, బొట్టు, కాటుక, వంటికి నగలతో, గిరజాలజుట్టుకి పక్కగా చిన్న పువ్వుల దండ పెట్టి బుట్టబొమ్మలా తయారుచేసింది అత్త. బుగ్గన కాటుకతో చిన్న చుక్క పెట్టింది.

మంగళహారతి ఇవ్వాలని చెప్పి ఒక పళ్లెంలో దీపం కుంది, హారతి కర్పూరం అమర్చి అందరూ వచ్చాక దివ్యని, నన్ను, ఇంకొకరిని పళ్లెం పట్టుకుని హారతి ఇమ్మంది. ఈ వేడుక వారికి తమాషాగా అనిపించి వింతగా పరికిస్తున్నారు. హారతి ఇచ్చక అందరిచేతా అక్షింతలు వేయించింది.

"పుట్టినరోజంటే మనం విదేశీ సంస్కృతిని అరువు తెచ్చుకుని అర్థంకాని భాషలో మనదికాని భాషలో శుభాకాంక్షలు చెప్పడంకాదు. దీపం (కొవ్వొత్తి) ఆర్పేకన్నా దీపం వెలిగించి శుభాకాంక్షలు చెప్పడం శుభాన్ని సూచిస్తుంది. అక్షింతలువేసి మనం పలికే ఆశీస్సులు పిల్లలకు శ్రీరామరక్ష అవుతుంది. కాబట్టి ఇకనుండి మీలో కొందరైనా మన భారతీయ సంస్కృతిని ఆచరిస్తారని భావిస్తాను. ఇకపోతే మనం పండుగలకి పిజ్జాలు, బర్గర్‌లు, కేకులు తినా

లని ఎవరం కోరుకోము. సాంప్రదాయబద్ధంగా పిండివంటలు చేసుకుని ఆరగిస్తాము. మన కంటి వెలుగులైన పిల్లల జన్మదినానికి మాత్రం ఎందుకీ విదేశీ వంటలు! అందుకే పద్ధతి మార్చి నాకు చాతనైనరీతిలో మీకు రుచి చూపించే వంటలు సంతృప్తిగా తిని, మా సునీతను ఇంకొకసారి దీవించి వెళ్లండి'' అంది అత్త.

ఆవిడ వాక్చాతుర్యానికి అందరి మొహాల్లో మెచ్చుకోలు, ఆమోదముద్ర కనిపిస్తోంది.

అత్త ఎలా సర్వ్ చేయాలో చెప్పడంవలన లడ్డు, తమలపాకులు, అరటి పళ్లు కవర్లలో ప్యాక్ చేసాను. పులిహోర, కోవా, మిక్చర్, పాయసం అందరికీ సర్వ్ చేసాము.

అందరూ మళ్లీ మళ్లీ అడిగి పెట్టించుకుంటూ ఉంటే ఆయనకి, నాకు చాలా సంతోషం అనిపించింది. వచ్చిన ప్రతివారు అత్త ఆతిధ్యాన్ని మెచ్చుకుంటూనే ఉన్నారు.

కంపెనీ యమ్‌డి నార్తిండియన్. పులిహోర రుచి బాగా మరిగి అలా తింటూనే ఉన్నాడు.

అత్తకి షేక్‌హ్యాండిచ్చి "మా ఇంట్లో ఏ ఫంక్షన్ అయినా మీరు దగ్గరుండి జరిపించాలి'' అని మాట తీసుకున్నాడు.

వెళ్లేవారందరికీ అత్త ప్యాక్ చేసిన కవర్లు ఇప్పించింది. వాళ్లందరూ రాత్రి ఇంక భోజనాలు అవసరంలేదనీ, చాలా తృప్తిగా తిన్నామని, పార్టీ చాలా బాగా అరేంజ్ చేసారని మెచ్చుకుంటూ వెళ్లారు.

"పుట్టినరోజంటే హడావుడిగా కేకులు, డ్రింకులు కాక ఇలా సాంప్రదాయ రీతిలో జరుపుకుంటే ఇదే మన వేడుక'' అంది అత్త.

కేకు అనగానే మేము కొన్న కేకు గుర్తుకొచ్చింది. కొని తెచ్చినది అలాగే ఉండిపోయింది. ఎవరికీ దాని సంగతి గుర్తుకు రాలేదు.

"శిరీ! మనం కొన్న కేకు అలాగే ఉండిపోయింది. పోనీ ఇప్పుడది కట్ చేద్దామా. వేస్టు కాకుండా ఉంటుంది'' అన్నారు మా ఆయన.

"వద్దులెండి. అత్త చెప్పినట్లు ఇక ముందునుంచీ ప్రతి పుట్టినరోజుకి దీప మార్పకుండా వెలిగించాలనే అనుకుంటున్నాను. చిన్నదేకదా తెచ్చారు. మన పనిమనిషి సుబ్బమ్మ కొడుక్కి కేక్ అంటే చాలా ఇష్టం. వాడికిచ్చేద్దాం'' అన్నాను.

***

"ఫంక్షన్ అయిపోయిందికదా. ఇక వెళ్లిపోతాను'' అంది అత్త.

"సంక్రాంతి వస్తోందికదా. అప్పటివరకు ఉండి వెళ్లమని'' రిక్వెస్టు చేసాను.

కానీ తోసిపుచ్చింది. వచ్చేనెల కూతురు దగ్గరకు ఇంగ్లాండ్ వెళ్లాలనుకుంటోందిట. అవునుమరి పాస్‌పోర్టు, వీసా అన్నీ రెడీగా ఉంటే ఎప్పుడు కావలసివస్తే అప్పుడు పక్క ఊరికి వెళ్లినట్లు ఎగిరిరావచ్చు.

"తొందరగా వచ్చేయ్ అత్తా. మా కాలనీవాళ్లేకాదు, ఈయన స్టాఫ్ కూడా నీ ఫాన్స్ అయిపోయారు. ఈసారి ఏకంగా భోజనమే పెట్టాలిట'' అన్నాను.

"మళ్లీ ఎప్పుడయినా వస్తానే అమ్మాయ్. మన స్వదేశీ వంటలు విదేశీయులకు కూడా రుచి చూపించవద్దా. నా మనవడి పుట్టినరోజు వచ్చేనెల'' అంది నవ్వుతూ.

"ఇంకేం పిన్నీ. నీ పులిహోర, పాయసం రుచి చూస్తే ఎలిజబెత్ రాణి ఎప్పటికీ నిన్ను ప్యాలెస్‌లోనే ఉంచేసుకుంటుంది''

ఆ మాటలకు మా అత్త మొహం వెలిగిపోయింది. "ఏదో మీ అభిమానం'' అంది ముసిముసిగా నవ్వుతూ.

***

అత్త వెళ్లిపోయాక మాకు సందడి తగ్గిపోయింది. ఆ సంగతి తెలీని ఆవిడ ఫాన్స్ ఎవరో ఒకరు వస్తూనే ఉన్నారు. ఆవిడ వెళ్లిపోయిందంటే నిరాశగా వెళ్లిపోతున్నవారిని చూస్తే నాక ఖుషీ అయింది. కొసమెరుపు ఏమిటంటే మా కాలనీలో ఎవరింటికి బర్త్‌డే ఫంక్షన్స్‌కి వెళ్లినా ఇప్పుడు కొవ్వొత్తులు ఎవరింట్లోనూ వెలగడంలేదు. అందరూ చక్కగా హారతి ఇచ్చి అక్షింతలు వేసి మరీ దీవిస్తున్నారు ఇదే మన హిందూ సాంప్రదాయ వేడుక అంటూ. "హేట్సాఫ్ అత్తా! ఇప్పుడు అక్కడ నీకు ఇంగ్లాండ్ రాణిని కలిసే అవకాశం ఉంటే ఆవిడని కూడా దారిలో పెట్టేస్తావు కదా!'' నా ఊహాకి నేనే నవ్వుకుని పుట్టినరోజు పాపాయికి అక్షింతలు వేసి ఇంటికి చేరాను.

★

## జమ్లూ శాపం

కులూ జిల్లాలో మలానా గ్రామంలో జమ్లూ గుడి ఉంది. జమదగ్ని మహర్షియే జమ్లూ అని ప్రతీతి. ఇటీవల జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో ఊరు సగంపైగా తగలబడిపోయింది. జమ్లూగుడి తప్ప ఊళ్ళోని గుళ్ళన్నీ కాలి బూడిద అయిపోయాయి. తరతరాల నుంచి వస్తున్న కట్టుబాట్లని అధిగమించటం వల్లనే జమ్లూ దేవత శాపం తగిలిందని ఊరి వారి నమ్మకం. ఇటీవల ఊళ్ళో జరిగిన మార్పుల్లో మంచిరోడ్డు వేయటం, స్కూలు పక్కాగా కట్టటం జరిగాయి. కానీ, వాస్తవం వేరు. ఆ వూరి పక్కనే వున్న అడవుల్లోని ఓషధుల నుంచి స్థానికులు 'కన్నాబిస్'లాంటి డ్రగ్సుని ఉత్పత్తి చేసి బాగా ధనం సంపాదిస్తున్నారుట. వారినా వ్యసనం నుంచి మాన్పించాలని ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలే ఊరివారికి నచ్చటం లేదు. అందుకు దైవ శాపంగా వాళ్ళు పుకార్లు పుట్టిస్తున్నారు.

## కాళ్ళకి ఇన్సూరెన్సు

ప్రఖ్యాత రివర్ డాన్సర్ మైఖేల్ ఫ్లేట్లే తన కాళ్ళని 2.5 కోట్ల పౌండ్ల (రు.212 కోట్లు)కి ఇన్సూరెన్సు చేసాడట. అడ్డదిడ్డంగా నడచి అందర్నీ నవ్వించిన చార్లీచాప్లిన్ తన పాదాలని 1920లో 1.5 లక్షల డాలర్లకి ఇన్సూరెన్సు చేసాడట!

-విమలారామం

